GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 03-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# బడి "బాట" పై పట్టింపేది...?

- నాన్చివేత ధోరణి ఇంకెన్నాళ్ళు..!
- చూద్దాం... చేద్దాం.... వస్తాం... అనే మాటలతోనే కాలయాపన
- నర్సయ్య గూడెం బడి"బాటపై"తహసీల్దార్ నిర్లక్ష్యం..!
- కబ్జాకోరులకే అనుకూలంగా మండల అధికారుల తీరు...!
- కలెక్టర్ ఆదేశించినా .... ఎమ్మార్వో కాలయాపనలో ఆంతర్యమేమి
- నర్సయ్యగూడెం ప్రభుత్వ పాఠశాలకు దారి ఎప్పుడు..?
- రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం... బడికి శాపం
- దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణించని' చందంగా బడి దారి
- సంవత్సరాలుగా బడి బాటకై ఎదురుచూపు.... పట్టించుకోని అధికారులు
- బాట కల్పించేదెప్పుడు ... విద్యార్థులు వెళ్ళేప్పుడు ... అంటూ ఆశతో ఎదురుచూస్తున్న స్థానికులు
- సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు స్థానికుల వేడుకోలు

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల**

నేరేడుచర్ల మండలం 5వ వార్డు లోని నర్సయ్యగూడెం ప్రభుత్వ పాఠశాల భవనం అందుబాటులో ఉన్నప్పటికీ, సరైన దారి లేకపోవడం వల్ల విద్యార్థులకు ఉపయోగపడకుండా ఉండటం స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దారి సమస్య పరిష్కారంలో అధికారులు ఇప్పటికీ విఫలమయ్యారని , చూద్దాం... చేద్దాం.... వస్తాం... అనే మాటలతోనే కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని, ముఖ్యంగా రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారని కబ్జా కోరులకే అనుకూలంగా ఉంటున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల అందుబాటులో లేక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన

మిగతా 2లో

## జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

- విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకత మాదిగల ఆయుధాలు కావాలి
- అత్యధిక జనాభా ఉన్న మాదిగలు అన్ని రంగాల్లో ప్రథమ స్థాయికి చేరుకోవాలి
- జులై 7న మాదిగల (ఎమ్మార్పీఎస్)జెండా పండుగను విజయవంతం చేయాలి
- యాదాద్రి దేవస్థానము ట్రస్ట్ బోర్డులో మాదిగ సామాజిక వర్గానికి, యాదాద్రి జిల్లా వాసులకు అవకాశం కల్పించక పోవడం అన్యాయం కమిటీని సరిదిద్దాలి
- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ

8లో

## బొల్లారం ప్రభుత్వ వైద్య సేవలపై సిఐటీయు సర్వే.. పలు లోపాల వెల్లడి

- వైద్య సిబ్బంది, మందుల కొరతతో బొల్లారం ప్రజలు ఇబ్బందులు
- బొల్లారంలో 24 గంటల ప్రభుత్వ ఆస్పత్రి ప్రారంభించాలి
- వైద్య సేవలు అధ్వాన్నం.. బొల్లారంలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలి
- 110 మందుల్లో 40 మాత్రమే.. వైద్య రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం
- బొల్లారంలో మరో నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయాలి
- బొల్లారం పీహెచ్‌సీ, బస్తీ దవాఖానల్లో సమస్యలే సమస్యలు
- ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కె.రాజయ్య ఆగ్రహం

2లో

# బొల్లారం ప్రభుత్వ వైద్య సేవలపై సిఐటీయు సర్వే.. పలు లోపాల వెల్లడి




**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 02:** బొల్లారం లోని ప్రైమరీ హెల్త్ సెంటర్, బస్తీ దవాఖానలో సిఐటీయు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సర్వేలో పలు తీవ్రమైన లోపాలు వెలుగుచూశాయని సిఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొల్లారంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్, బస్తీ దవాఖానలు సమస్యలకు నిలయాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదని, వైద్య రంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం, ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల పేదల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆస్పత్రిలో 110 రకాల మందులు అందుబాటులో ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 40 రకాల మందులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. మిగతా మందులను ప్రభుత్వం ఎందుకు సరఫరా చేయడం లేదని ప్రశ్నించారు. బొల్లారంలో ఇప్పటికీ 24 గంటల ప్రైమరీ హెల్త్ సెంటర్ లేకపోవడం దురదృష్టకరమని పేర్కొంటూ, వెంటనే 24 గంటల వైద్య సేవలు అందించే ఆస్పత్రిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆయమ్మలు, స్కావెంజర్లు, కట్టు సిబ్బంది, ఇతర నాలుగో తరగతి ఉద్యోగుల పోస్టులను తక్షణమే మంజూరు చేసి భర్తీ చేయాలని కోరారు. ఆస్పత్రిలో తాగునీరు, వాష్‌రూమ్‌లు, రోగులు కూర్చోవడానికి బెంచీలు వంటి కనీస సౌకర్యాలు కూడా లేవని అన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద రోగులు ఎండ, వానలో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రేకుల షెడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. రూల్స్ ప్రకారం బొల్లారం జనాభాకు కనీసం 20 మంది ఆశా కార్యకర్తలు, 10 మంది స్టాఫ్ నర్సులు ఉండాల్సి ఉన్నా, ఆ మేరకు సిబ్బంది లేరని తెలిపారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో మరో నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లను మంజూరు చేయాలని, అలాగే బొల్లారంలో 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వైద్య సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సిఐటీయు ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కె. రాజయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.ఈ. బాబు, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# స్పీడ్ పోస్ట్‌తో గంజాయి సరఫరా

**అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు**

పోస్టల్, కొరియర్ సేవల ద్వారా దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ రట్టు చేసింది. జార్ఖండ్ కేంద్రంగా ఈ అక్రమ రవాణా సాగిస్తున్న నెట్‌వర్క్ సూత్రధారి సత్యం మిశ్రాను అరెస్ట్ చేశారు. మరో నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు వివరాలను సీపీ సజ్జనార్ మీడియా సమావేశం ద్వారా వెల్లడించారు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సత్యం మిశ్రా గతంలో లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడు. 2018లో గంజాయికి బానిసై సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతో శుభమ్ మిశ్రా, సచిన్ మిశ్రా, రాహుల్ ఝా, సంతోష్ పండిట్‌తో కలిసి ఒక ముఠాగా ఏర్పడి గంజాయి వ్యాపారంలోకి దిగారు. తన స్వగ్రామంలోనే గంజాయిని పండించి ముంబయి, చెన్నై, కేరళ, రాజస్థాన్, ఢిల్లీ, బెంగళూరు సహా 12 రాష్ట్రాల్లో కస్టమర్లను ఏర్పరచుకుని విక్రయాలు సాగిస్తున్నారు. ఈ ముఠా ఇలా రోజుకు సగటున 80 నుంచి 10 ఆర్డర్లు పూర్తిచేస్తూ ఏడాదికి రూ.2 కోట్లపైగా సంపాదిస్తున్నారు. పోలీసుల కళ్లు కప్పేందుకు పార్సిళ్లను మ్యాంగో, స్టిక్, ఫ్లవర్ వంటి కోడ్ పదాలను వాడుతూ వివిధ పరిమాణాల్లో విక్రయించేవారు. ఈ నేపథ్యంలో ఇస్రీ బజార్ పోస్ట్ ఆఫీస్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఒకరికి ఈ ముఠా గంజాయి పార్సిల్ పంపింది. సమాచారం అందుకున్న హెచ్‌న్యూ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించడంతో సైప్లై లింక్ బయటపడిందని సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన సుశాంత్ వ్యాస్, లడ్డు అనే వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రెండు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ గైక్వాడ్ వైభవ్, ఇన్‌స్పెక్టర్లు బాలస్వామి, నాగార్జున, ఎస్సై మనోజ్ కుమార్, ఏఎస్సైలు చక్రపాణి, సుబ్బారావు, హెడ్‌కానిస్టేబుల్ ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బడి “బాట” పై పట్టింపేది...?

వ్యక్తం చేస్తున్నారు. ‘బడిబాట’ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం అందుబాటులోని ప్రభుత్వ బడిని వినియోగంలోకి తీసుకురావడంలో ఎందుకు విఫలమవుతోందని ప్రశ్నిస్తున్నారు. పాఠశాల స్థలానికి హద్దులు నిర్ణయించి ప్రహరీ గోడ నిర్మించాలని, లేకపోతే భవిష్యత్తులో స్థలం ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్నా సమస్య పరిష్కారానికి చర్యలు కనిపించకపోవడంతో ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తున్నారు. రాజకీయ ఒత్తిళ్ల వల్లే సమస్య పెండింగ్‌లో ఉందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. సమస్యను వెంటనే పరిష్కరించి పాఠశాలకు దారి కల్పించాలని, స్థానిక ప్రభుత్వ బడిని కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. కలెక్టర్ గారు మీరైనా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సమస్యను పరిష్కరించాలని, నర్సయ్యగూడెం వాసులు వేడుకుంటున్నారు.

## మొదటి రోజు 6 నామినేషన్లు...

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు చేనేత సహకార సంఘానికి ఎన్నికల నగార మోగిన విషయం తెలిసిందే ఇందులో భాగంగా రెండు, మూడు, నాలుగు తేదీలలో నామినేషన్ ప్రక్రియ ఉంది ఇందులో భాగంగా మొదటి రోజు ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల అధికారి మహబూబు అలీ నామినేషన్లు స్వీకరించారు. చండూరు చేనేత సహకార సంఘానికి మొత్తం తొమ్మిది మంది డైరెక్టర్లు ఉండాల్సి ఉంది. ఇందులో ఇద్దరు మహిళ డైరెక్టర్లు ఉండాలి. ఐదో తారీకు నామినేషన్ల పరిశీలన,స్క్రూట్నీ ఉంటుంది. 6వ తేది నామినేషన్ల ఉపసహారణ గుర్తుల కేటాయింపు ఉంటుంది.

# నకిలీ వీసాలతో మస్కట్‌కు.. 20 మంది మహిళల అరెస్ట్

శంషాబాద్ రూరల్, జూలై 2: నకిలీ వీసాలతో మస్కట్‌కు వెళ్లేందుకు యత్నించిన 20 మంది మహిళలను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఇమిగ్రేషన్ అధికారులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున 20 మంది మహిళలు ఒమన్ ఎయిర్‌లైన్స్ విమానంలో మస్కట్ వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చారు. ఇమిగ్రేషన్ అధికారులు వారి వద్ద ఉన్న వీసాలను పరిశీలించగా, అవి నకిలీవని గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని శంషాబాద్ ఎయిర్‌పోర్టు అవుట్‌పోస్టు పోలీసులకు అప్పగించారు. నకిలీ వీసాలు ఎవరు ఇచ్చారని ప్రశ్నిస్తే ఏజెంట్ ద్వారా తీసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. నకిలీ వీసాలు ఇచ్చిన ఏజెంటు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



# చౌటుప్పల్ లో బీసీ బాయ్స్ హాస్టల్ ఏర్పాటు సంతోషదాయకం

- విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి..
- గర్ల్స్ బీసీ హాస్టల్ ని కూడా ఏర్పాటు చేయాలి...
- మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్



**చౌటుప్పల్, జులై 2, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ గత కొంతకాలంగా మండలంలో బీసీ విద్యార్థుల కోసం బాయ్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పించాలని నిరంతరం పోరాటాలు, వినతిపత్రాలు, ఆందోళనలు నిర్వహించిందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ తెలిపారు. నిరంతర పోరాటాల ఫలితంగానే చౌటుప్పల్ మండలానికి బీసీ బాయ్స్ హాస్టల్ మంజూరు కావడం సంతోషదాయకమన్నారు. హాస్టల్ ఏర్పాటు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ మంజూరుకు సహకరించిన సంబంధిత అధికారులకు , ప్రజాప్రతినిధులకు ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తోందన్నారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే బాయ్స్ హాస్టల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తాగునీరు, విద్యుత్, పడకలు, మరుగుదొడ్లు, భద్రత, పరిశుభ్రత తదితర మౌలిక సదుపాయాలను కల్పించడం కూడా అభినందనీయమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన వసతి కల్పించే దిశగా అధికారులు మరింత శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అలాగే చౌటుప్పల్ మండలంలో బీసీ బాలికలకు హాస్టల్ లేకపోవడం వల్ల ఎంతోమంది విద్యార్థినులు ఉన్నత విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేద, గ్రామీణ కుటుంబాలకు చెందిన బాలికలు ప్రతిరోజూ దూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి రావడం వల్ల చదువుకు ఆటంకం ఏర్పడుతోందని అందువల్ల చౌటుప్పల్ మండలంలో తక్షణమే బీసీ గర్ల్స్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని సంబంధిత ఇన్‌చార్జ్ ఆర్డీఓ కి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు దోనూరు శ్రావణ్, బోయ నాగేష్,మండల కమిటీ సభ్యులు మల్లేష్ అరవిందు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**క్రైమ్ మిర్రర్ పాలేరు:** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో శ్రీకర గార్డెన్స్ లో రావిగూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సుంతరమోని నాగార్జున-సరళాదేవి కుమార్తె వివాహ వేడుకలలో పాల్గోన్న ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జర్రిపోతుల అంజని ఖమ్మం నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొలుసు పవన్ పాలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ సోమనబోయిన సాయి నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ నాయక్ గ్రామ పెద్దలు గొలుసు రామయ్య తదితరులు పాల్గొన్నారు



# ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆర్డీవో హరికృష్ణ ఫీల్డ్ విజిట్..!!

- ఎన్యుమరేషన్ ప్రక్రియలో జాప్యానికి తావులేదని స్పష్టీకరణ
- ఓటు మార్పుల కోసం ఫారం-8 వినియోగంపై ప్రత్యేక దృష్టి



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా భూపాలపల్లి పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో కొనసాగుతున్న ఇంటింటా ఎన్యుమరేషన్ సర్వేను ఆర్డీవో హరికృష్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ సిబ్బందితో మాట్లాడిన ఆయన, ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం వేరే పోలింగ్ కేంద్రాల్లో ఓటు నమోదై ఉన్న వారు నివాసం ఉంటున్న ప్రాంతంలోని పోలింగ్ కేంద్రానికి ఓటును మార్చుకునేందుకు అవసరమైన ఫారం--8 దరఖాస్తులను పంపిణీ చేసి, వాటిని సకాలంలో స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్యుమరేషన్ సిబ్బంది తమకు కేటాయించిన వార్డుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గైర్హాజరు కాకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆర్డీవో స్పష్టం చేశారు. ప్రతి అర్హ ఓటరికి ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, ఓటర్లు అందరూ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, జీపీవో కిరణ్, బీఎల్‌వోలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# హస్తం నాయకులు 'ఓటరు జాబితా సవరణ' పై అవగాహన..!!

- ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు
- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని పిలుపు
- ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు కీలకమని వ్యాఖ్య



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వాటిని వెంటనే సవరించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా రాజకీయ పార్టీలతో పాటు అధికారులు కూడా సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా సూరారం గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుటుంబం తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవాలని, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన వారి వివరాలను నిబంధనల ప్రకారం తొలగించే ప్రక్రియలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గ్రామ ప్రజలతో మాట్లాడి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు అవసరమైన దరఖాస్తులు సమర్పించి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడాల శ్రీనివాస్, కటకం అశోక్, చల్ల మహేష్, చిన్నోళ్ల రాములు, తులసి మహేష్, నాగుల బాపు, చల్ల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘం నామినేషన్ల స్వీకరణ

- చైర్మన్ అభ్యర్థి చేరి పెల్లి బాలరాజు ప్యానల్ సభ్యుల నామినేషన్ దాఖలు...





**దేవరకొండ టౌన్ జులై 02 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ చేనేత సహకార సంఘం ఎన్నిక నామినేషన్ ల పర్వం మొదలైంది. సహకార సంఘం చైర్మన్ అభ్యర్థి చేరిపల్లి బాలరాజు ప్యానల్ లోని డైరెక్టర్ అభ్యర్థులతో కలసి ఎన్నికల అధికారి నామ భాస్కర్ కు నామినేషన్లను దాఖలు చేశారు. బాలరాజు నామినేషన్ ను దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు బలపరిచారు. బాలరాజు ప్యానెల్ లో డైరెక్టర్ లు గా పోటీ చేయు అభ్యర్థులు ముసిని అంజిబాబు, వనం శ్రీనివాసులు, పున్న గోవర్ధన్, స్వామి నందీశ్వర్, చిలువేరు సత్యం, పులిజాల శ్రీను, గుర్రం విజయ లక్ష్మి, గాజుల యాదమ్మ .. లు నామినేషన్లు దాఖలు చేశారు.. ఎన్నికల షెడ్యూలు గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని హ్యాండ్లూమ్స్ వీ డి వో హరీష్ యాదవ్ సూచించారు.. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం, యువజన సంఘం, చేనేత సహకార సంఘం ఓటర్లు, అందరూ పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షుడిగా రావుగారి వెంకట్ రెడ్డి ఎన్నిక

- టీపీసీసీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే..నవాబ్ పేట్ మండల నాయకులు
- నవాబుపేట్ మండల నూతన అధ్యక్షుడిగా నియమించిన టీపీసీసీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపిన రావుగారి వెంకట్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల నూతన అధ్యక్షుడిగా రావుగారి వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల అధ్యక్షుడిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.నవాబ్ పేట్ మండల నూతన అధ్యక్షుడిగా రావుగారి వెంకట్ రెడ్డిని నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తనపైన నమ్మకం ఉంచి మండల పార్టీ అధ్యక్షులుగా నియమించిన టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు కృతజ్ఞతలని తెలిపారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహించి నవాబ్ పేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.పార్టీ సిద్ధాంతాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.సీనియర్ నాయకులకు గౌరవిస్తూ, యువతకు ప్రాధాన్యమిస్తూ అంతర్గత వివాదాలకు తావు లేకుండా అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి మార్గ నిర్దేశకుడిగా పనిచేస్తానని పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడుని కలిసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య. తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, నవాబ్ పేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ ,సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు బాల్వంత్ రెడ్డిలతో కలిసి నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఎల్లకొండ మాజీ








సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మండల అధ్యక్షుడిగా నియమించి నందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు దారాసింగ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్ రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, ప్రభాకర్,రంగారెడ్డి,దేవయ్య, రవీందర్ రెడ్డి, యాదవ్ రెడ్డి, మాణిక్యం, ప్రకాష్, రవి, గోపాల్, జంగయ్య, రాజేందర్, బాలరాజ్, రాజశేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో వ్యక్తిపై దాడి..

### కేసు నమోదు వివరాలు వెల్లడించిన ఎస్సై గిరి



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** పాత కక్షలు మనసులో పెట్టుకొని ఓ వ్యక్తిని మరో వ్యక్తి, అతని కుటుంబం తీవ్రంగా గాయపరిచిన సంఘటన వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది.నవాబ్ పేట్ ఎస్సై గిరి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కుమ్మరి గూడ గ్రామానికి చెందిన భార్యభర్తలు సూర్యాపేట అరుణమ్మ, రాంచంద్రయ్య బుధవారం సాయంత్రం పొలానికి వెళు న్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఏక్ మామిడి వెంకట్ రెడ్డి పాతకక్ష మనసులో పెట్టుకొని ద్విచక్ర వాహనంతో వెనుక నుండి వచ్చి రామచంద్రయ్యకు తగిలించాడు.దింతో ఇద్దరి మధ్య అదే అదనుగా భావించిన ఏక్ మామిడి వెంకట్ రెడ్డి అతని కుమారుడు సిద్దేశ్వర్ రెడ్డి, కుటుంబ సభ్యులు కలిసి రాంచంద్రయ్యను అతని భార్య అరుణమ్మను కట్టెలతో దాడి చేశారు.ఈ దాడిలో రాంచంద్రయ్య తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.వెంటనే రాంచంద్రయ్యను అతని భార్య,గ్రామస్తులు కలిసి వికారాబాద్ ఓ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటన సమాచారం అందుకున్న



నవాబ్ పేట్ ఎస్సై గిరి సిబ్బందితో కలిస సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.జరిగిన సంఘటన పై బాధితుడి భార్య అరుణమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు ఏక్ మామిడి వెంకట్ రెడ్డి,అతని కుటుంబం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గిరి తెలిపారు.గ్రామంలో వర్గాల మధ్య ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరుగిందని,శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు గ్రామస్తులు సహకరించాలని ఎస్సై గిరి కోరారు.ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ప్రస్తుతం గ్రామంలో పరిస్థితి ప్రశాంతంగా ఉందని,ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

# జైకేసారంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి

### యాదాద్రిభువనగిరి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహాంగీర్



**చౌటుప్పల్, జులై 2,క్రైమ్ మిర్రర్ :** జైకేసారం గ్రామంలో ప్రభుత్వ హాస్పిటల్ కొరకు 500 గజాల అందుబాటులో ఉన్నదని ప్రజల సౌకర్యార్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్సిఐ సెంటర్ ను ఏర్పాటు చేయాలని యాదాద్రి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.చౌటుప్పల్ మండలంలో తంగడపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండడంతో ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో లేదని అన్నారు. జైకేసారం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత ప్రజలందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా జై కేసారం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగరికిష్టయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, సిపిఎం గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, సిపిఎం మండల కమిటీ సభ్యులు బోదాస్ వెంకటేశం, నాయకులు దొడ్డి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నేతలు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** డాక్టర్ మల్ల రవి చేపట్టిన మహనీయుల జ్ఞాన చైతన్య బస్సు యాత్ర ముగింపు కార్యక్రమం గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. యాత్ర ముగింపు బహిరంగ సభకు కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి దూసుకుపోతుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, గుండాల సర్పంచ్ శిరీష వెంకట్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బాదేపల్లి మల్లయ్య, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎండి రషీద్, మదన్ గౌడ్, రంగనాథం, కొండయ్య, పురుషోత్తమాచారి, పుల్లయ్య, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ మట్ట భరత్ గౌడ్, అన్నెపు ప్రశాంత్, ఈదులపల్లి శ్రీనివాస్, గోరటి భరత్, సికిందర్, కొమరయ్య, వలి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగించాలి

### ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియను సందర్శించిన ఎమ్మార్వో జయశ్రీ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని కడ్తాల్ తహసిల్దార్ జయశ్రీ సూచించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల 159వ పోలింగ్ బూత్ వద్ద ఓటర్ల వివరాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేరు సవరణలు, తొలగింపులు తదితర ప్రక్రియలను బీఎల్ఓ శైలజ, బీఎల్ఏ క్యామ రాజేష్ సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కడ్తాల్ ఎమ్మార్వో జయశ్రీ 159వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న ప్రత్యేక సవరణ ప్రక్రియను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. కార్యక్రమం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ, వనిత, కడ్తాల్ జీపివో ప్రవీణ్, ఆర్ఐ లత, ప్రజా ఓటర్లు మల్లమ్మ, స్వరూప ప్రవీణ్ గౌడ్, గంజి చంద్రశేఖర్ మరియు తదితరులు ఉన్నారు.



# చౌటుప్పల్ ఎంఈఓ కార్యాలయం ముట్టడి

**ఎంఈఓ ఆచూకీ తెలపాలని పోలీసులకు పిటిషన్**



**చౌటుప్పల్, జులై 2, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల మండల విద్యాధికారి ఆచూకీ తెలపాలని అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం సిఐ మన్మధకుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. విద్యార్థుల సమస్యలు, ప్రైవేట్ పాఠశాలల అక్రమాలు, ప్రభుత్వ నిబంధనల అమలుపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎంఈఓ స్పందించకపోవడం, కార్యాలయ సమయాల్లో ప్రజలకు అందుబాటులో లేకపోవడం, బాధ్యతలను విస్మరించడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించారు. నిరసనలో భాగంగా ఎంఈఓ కుర్చీని కార్యాలయం బయటకు తీసుకువచ్చి, దానిపై "ఎంఈఓ ఎక్కడ?", "ప్రజలకు అందుబాటులో లేని అధికారి" అనే సందేశాలతో వినూత్నంగా ఆందోళన నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజల సమస్యలు వినాల్సిన అధికారి కార్యాలయంలో లేకపోవడం విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని నాయకులు విమర్శించారు. అనంతరం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, ప్రజలకు అందుబాటులో లేకుండా విధులకు గైర్హాజరవుతున్న మండల విద్యాధికారి ఆచూకీ గుర్తించి తెలియజేయాలని కోరుతూ సీఐ కి పిటిషన్ సమర్పించారు. ప్రభుత్వ అధికారి ఆచూకీ కోసం పోలీసులను ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని, ఇది విద్యాశాఖ పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోందని అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. చౌటుప్పల్ మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక ఫీజులు వసూలు చేయడం, విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేయడం వంటి అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, విధులను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుండా అధికారులు ఇదే నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయికి, అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా విస్తరిస్తామని అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాలు హెచ్చరించాయి. ఈ సందర్భంగా అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్, పల్లె మధు, దిండు భాస్కర్, నలపరాజు రమేష్, కొందూరు వెంకన్న, బండి గారి శ్రీధర్, పబ్బు వంశీ, తిగుళ్ల శ్రీను, ఒంటెద్దు లింగస్వామి, రాఘవ మాట్లాడుతూ...విద్యార్థుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించబోమని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండని అధికారులపై ప్రభుత్వం బాధ్యతాయుతమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పు రామకృష్ణ, కొల్లూరు నవీన్, అత్తు, చింటూ, హరీష్, ప్రవీణ్, ఇర్ఫాన్ , రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు

**చందా నాయక్ తండా లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం...**

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని చందా నాయక్ తండా లో గురువారం బీ ఎల్ ఓ లు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఫారాల్లోని వివరాలను పూర్తిగా నమోదు చేసి మరుసటి రోజు బీఎల్ఓలకు అందజేయాలని ఓటర్లకు సూచించారు.ఇచ్చిన పాములను తీసుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ ఓలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు, వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా సహకరించాలని కోరారు. మాదాపూర్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్నఓటరు నమోదు, సవరణ ప్రక్రియను స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరికి అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఎల్ ఓలు ప్రణీత, టాక్స్ ఇన్స్పెక్టర్ ఆనంద్ , రాములు, కాంగ్రెస్ నాయకులు నగేష్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**రూ.10 వేల ఆర్థిక సాయం అందించిన మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్**



**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్:** ఇటీవల వడదెబ్బ కారణంగా మృతి చెందిన హుజూర్‌నగర్‌కు చెందిన శివాజీ నాగవల్లి కుటుంబానికి హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి తన వంతు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందని,భవిష్యత్తులో కూడా అవసరమైన సమయంలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సామాజిక కార్యకర్తలు, మిత్రులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.బాధిత కుటుంబానికి అండగా నిలిచిన దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సేవాభావాన్ని పలువురు అభినందించారు.

# కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ గురువారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను సూచించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని, వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి, పారదర్శక విచారణ ద్వారా సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. డయల్ 112 ద్వారా వచ్చే కాల్స్ పై త్వరితగతిన స్పందిస్తూ, బాధితులకు సకాలంలో సహాయం అందించాలని బ్లూ కోర్ట్ సిబ్బందికి సూచించారు. అలాగే స్థానిక రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకొని వారి కదలికలపై నిరంతర నిఘా మరియు పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో విధులు నిర్వర్తించే విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమ పరిధిలోని గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, సైబర్ క్రైమ్ వారియర్, సీసీటీవీ ఇంచార్జ్ మరియు ఇతర సిబ్బంది పనితీరును సమీక్షించి వారి విధులకు సంబంధించిన పలు సూచనలు చేశారు. స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకుంటూ, ఎలాంటి కేసులు పెండింగ్‌లో ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సై కురుమూర్తిని ఆదేశించారు. ఈ తనిఖీలో పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల భద్రత, సిబ్బంది కనబరిచిన క్రమశిక్షణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు వ్యవస్థ మరింత బలోపేతంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆకాంక్షించారు.

# ఫుట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మల్కాపురం విద్యార్థినీలు



**చౌటుప్పల్,జులై 2,క్రైమ్ మిర్రర్ :** ఫుట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు జి. భవ్య , వై. రష్మిక ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ శోభ తెలిపారు. ఈనెల 3, 4, 5 తేదీల్లో నిజామాబాదులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థినులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 2న నల్గొండ జిల్లా చర్లపల్లి లో నిర్వహించిన సబ్ జూనియర్ అండర్ 14 బాలికల ఎంపిక పోటీలో మల్కాపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు ఆరుగురు పాల్గొన్నారు. విద్యార్థినులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఇద్దరు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన ఈ విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. శోభ, ఫిజికల్ డైరెక్టర్ భావన, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# చేనేత సహకార సంఘం ఎన్నికలకు నామినేషన్ దాఖలు



**చౌటుప్పల్,జులై 2, క్రైమ్ మిర్రర్:** చేనేత సహకార సంఘం ఎన్నికల నేపథ్యంలో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ప్యానెల్ సభ్యులు గురువారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ప్యానెల్‌కు పలువురు ప్రజాప్రతినిధులు, చేనేత నాయకులు తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి కందగట్ల భిక్షపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బడుగుల లక్ష్మయ్య, పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మాజీ అధ్యక్షులు గోశిక చక్రపాణి, మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, సంఘం ఉపాధ్యక్షులు బడుగు అంజయ్య, శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు బడుగు జయప్రకాష్, డైరెక్టర్ గోశిక చంద్రకళ పాల్గొని ప్యానెల్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ప్యానెల్ సభ్యులు బడుగు మోహన్ బాబు, గోశిక శ్రీకాంత్, కాటబత్తిని భీమయ్య, గోశిక నరసింహ, దోర్నాల లక్ష్మీనారాయణ, పాపని రామకృష్ణ, గోశిక లక్ష్మీపతి, బడుగు సావిత్రమ్మ, బత్తుల మానస తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధి, సభ్యుల ప్రయోజనాల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల్లో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ప్యానెల్‌కు చేనేత కార్మికులందరూ మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్యమా... లేక నిర్బంధ రాజ్యమా

### అక్రమ అరెస్టులపై కప్పాటి పాండురంగారెడ్డి తీవ్ర ఆగ్రహం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అణచివేత రాజకీయాలకు పాల్పడుతోందని, ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని చూడటం అత్యంత దుర్మార్గమని టీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, ఉద్యమ నాయకుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను, పార్టీ నాయకులను అర్ధరాత్రి వేళల్లో ముందస్తుగా, అక్రమంగా గృహ నిర్బంధాలు మరియు అరెస్టులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనరేట్ కందుకూరు పి.ఎస్ పరిధిలోని బాచుపల్లిలోని తమ నివాసగృహంలో పాండురంగా రెడ్డిని తెల్లవారుజామున అక్రమ అరెస్టును నిరసిస్తూ విలేఖరులకు అందజేసిన పత్రికా ప్రకటనలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ,ప్రజాస్వామ్య హక్కులను హరిస్తూ సాగుతున్న ఈ నిర్బంధ పాలనపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సిద్ధాంతం కోసం, స్వరాష్ట్రం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వంచిస్తోంది. ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ఇప్పుడు ఉద్యమకారుల గుర్తింపు కమిటీ పేరుతో కాలయాపన చేయడం సరికాదు. ఉద్యమకారులకు ఇస్తామన్న ఇంటి స్థలాలు, ఇతర హామీలు మరియు హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా ఆందోళనలు, నిరసనలు చేస్తుంటే, సహించలేక ఖాకీలను ప్రయోగించి అక్రమ అరెస్టులు చేయించడం ఈ ప్రభుత్వ నిరంకుశత్వానికి అద్దం పడుతోంది. ఎన్నికల నాడు ఓట్ల కోసం ఇచ్చిన మాటను నిలబెట్టుకోమంటే ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులు చేయడమేనా ప్రజా పాలనా విధానం ప్రజా సమస్యలపై, ఉద్యమకారుల ఆవేదనపై గళమెత్తితే సంకెళ్ళు వేసి భయభ్రాంతులకు గురిచేస్తారా? ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కి, హక్కుల కోసం పోరాడే వారిపై అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్య వ్యతిరేకం. ప్రభుత్వం ఇప్పటికైనా అణచివేత ధోరణిని వీడి, తక్షణమే కాలయాపన చేయకుండా ఉద్యమకారులందరికీ ఇచ్చిన ఇండ్ల స్థలాల హామీని, ఇతర వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని కప్పాటి పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను, ఉద్యమకారులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు ఘన సన్మానం

### సమాజంలో వైద్యుల పాత్ర కీలకం

### క్లబ్ అధ్యక్షులు షేక్ యూసుఫ్

**క్రైమ్ మిర్రర్ , నేరేడుచర్ల:** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు లయన్ షేక్ యూసుఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పున్నా నాగిని, డాక్టర్ శృతి ఆయుష్ లను శాలువాలతో సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తి సమాజంలో దేవుడితో సమానమైన స్థానం కలిగి ఉందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు ఎనలేనివని కొనియాడారు. ముఖ్యంగా నార్మల్ డెలివరీలను విజయవంతంగా నిర్వహించి జిల్లా స్థాయిలో ప్రశంసలు అందుకోవడంతో పాటు ప్రభుత్వ వైద్యశాలకు మంచి పేరు తీసుకువచ్చిన వైద్య సిబ్బందిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, సెక్రటరీ లయన్ సరికొప్పల నాగేశ్వరరావు, జీఎంటి లాయర్ విశ్వనాథం, సీనియర్ సభ్యులు రాచకొండ అంజయ్య, గుండా సత్యనారాయణ, వైద్య సిబ్బంది నర్సయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.






# వర్షాలు కురవాలని కృష్ణగిరి పాదాల గుట్టపై కృష్ణ పాదాలకు అభిషేకం

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** కొన్ని రోజులుగా వర్షాలు కురవకపోవడంతో మొలకెత్తిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పటికీ వర్షాభావం కారణంగా పంటలు దెబ్బతింటే తీవ్ర నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆందోళన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో "దేవుడే దిక్కు" అన్న భావనతో గుబ్బడి పత్తేపురం గ్రామంలోని శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రంలో ఉన్న సనాతన కాలం నాటి కృష్ణగిరి పాదాల గుట్టపై గురువారం కృష్ణ పాదాలకు ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు కాపాడాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో మరకత శివలింగ నామకరణ భక్తుడు, శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే భూపతి రెడ్డి, జంగయ్య ముదిరాజ్, హరిశంకర్, ఆర్. రాజు తదితరులు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# రాజ్యాధికార సమరభేరి మహాసభకు తరలిరావాలి: జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న....!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** రానున్న జూలై 5న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "రాజ్యాధికార సమరభేరి" మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న కోరారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మండలం కుమ్మెర సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతిని, గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్‌ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, సభకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా సాయిని పాపన్న మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఈ మహాసభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని విద్యావేత్తలు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులతో పాటు ప్రజలందరికీ పిలుపునిచ్చారు.మల్లన్న గారు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, రాజ్యాధికారం కోసం చేస్తున్న పోరాటానికి తాము పూర్తి మద్దతు ఇస్తామని సిరికొండ తిరుపతి, సిరికొండ శ్రీనివాస్ మరియు సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ సభకు భారీ సంఖ్యలో హాజరై, సభను విజయవంతం చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘం ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# బీసీ బంద్ సంపూర్ణ విజయవంతం

### బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ

**సంస్థాన్ నారాయణపురం, జూలై 02(క్రైమ్ మిర్రర్):** బీసీల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బీసీ బంద్ పిలుపునకు స్పందిస్తూ నారాయణపూర్ మండలంలో బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ కళాశాలలు పూర్తిగా బంద్ పాటించాయి. బంద్‌కు విద్యార్థులు, యువజనులు, బీసీ సంఘాల నాయకులు, ప్రజలు విశేషంగా సహకరించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ మాట్లాడుతూ, బీసీల హక్కులు, సంక్షేమం, విద్యా అవకాశాల పరిరక్షణ కోసం చేపట్టిన ఈ బంద్‌కు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలపడం ఆనందదాకయమన్నారు. ప్రభుత్వం బీసీల సమస్యలను ఇకనైనా వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా బీసీల న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేకుంటే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బంద్‌ను విజయవంతం చేసిన విద్యార్థులు, యువజనులు, కళాశాలల యాజమాన్యాలు, ప్రజలకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొల్లూరి నవీన్, బిజెపి జిల్లా నాయకులు సూరపెల్లి శివాజీ, బిఆర్ఎస్ యువజన నాయకులు పానుగోతు తరుణ్ నాయక్, రాసమల్ల సంజయ్,చెర్క శేఖర్,చెర్క యశ్వంత్, చంద్రశేఖర్,వంగరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి

### టి ఎస్ యుటిఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య

**ఆత్మకూర్(ఎం),జులై 02/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలను సందర్శించి సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో వుండే ప్రభుత్వ బడులను మూసి వేసే ప్రభుత్వ ఆలోచనను విరామించుకోవాలని పి ఆర్ సి 53% ఫిటిమెంట్ తో వెంటనే ప్రకటించాలని పెండింగ్ డి ఏ లను ప్రకటించాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని సి యం బ్రేక్ ఫాస్ట్ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రీ ప్రైమరీ టీచర్ ఆయాలను వెంటనే నియమిస్తూ నర్సరీ, ఎల్ కె జి తరగతులను ప్రవేశ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణతం శ్రీనివాస్,మండల అధ్యక్షులు ఎలిమినేటి సోమయ్య,కార్యదర్శి దొడ్డి రవి, స్టడీ సర్కిల్ కన్వీనర్ పులిపాటి మురళి,సీనియర్ నాయకులు దడిపల్లి వెంకన్న,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# సాన్స్ స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి జడ్ పిహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** సాన్స్ స్కిన్ అండ్ హెయిర్ ట్రాన్స్ ప్లేటేషన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి జడ్ పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో గురువారం నాల్గవ ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని డాక్టర్ సాయి సింధు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు డాక్టర్ ఉచిత ఓపి సేవలు ఉచిత మందులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య సూచనలు అవసరమైన వారికి వైద్య సలహాలు అందించనున్నట్లు వివరించారు. విద్యార్థులకు ప్రొజెక్టర్ పై చర్మ ఎలర్జీ, వెంట్రుకలు రాలుట, గజ్జి, తామర, దురద, దద్దుర్లు, పులిపిరులు, కురుపులు, పుండ్లు, మొటిమలు, నల్లని, తెల్లని, బొల్లి మచ్చలు, తెల్లని పూత, వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన చర్మ వైద్య సేవలు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. సామాజిక సేవలో భాగంగా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నట్లు డాక్టర్ వెల్లడించింది. పాఠశాల విద్యార్థులు ఈ ఉచిత చర్మ సంబంధమైన ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ అపాయింట్మెంట్ కొరకు మున్సిపల్




పరిధిలోని రామంతాపురం గేటు వద్ద గల సాన్స్ హాస్పిటల్ నెంబర్ (8337000777) ను సంప్రదించాలని పేర్కొన్నారు. డాక్టర్ సాయి సింధు సాన్స్ హాస్పిటల్ తరఫున పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లింగరాజుపల్లి గ్రామానికి ప్రైవేట్ స్కూల్ బస్సులు రావద్దు

### సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి

**ఆత్మకూర్(ఎం),జులై02/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామం గురువారం రోజు ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అంటూ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన కొందరు విద్యార్థులంతా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో వారు మాట్లాడుతూ మా గ్రామానికి ప్రైవేట్ పాఠశాలల బస్సులు రావద్దని హెచ్చరించారు. ప్రైవేట్‌కు తరలివెళు న్న విద్యార్థులను బస్సుల్లోంచి దింపేసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో





అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే మంచి విద్య అందిస్తూ మధ్యాహ్నం భోజనం పెడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఏదిగే విధంగా విద్య అందిస్తున్నారు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన పాల ఉత్పత్తి దారుల చైర్మన్లకు సన్మానం

**ఆత్మకూరు(ఎం),జూలై02/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గురువారం రోజున నూతనంగా ఎన్నికైన పాల ఉత్పత్తి దారుల చైర్మన్లు ఆలేరు శ్రీ కృష్ణా పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ పంతం కృష్ణ, కొల్లూరు గ్రామం పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ ఆయలి కృష్ణలను సన్మానించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్. వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ఘనంగా ఆలయ ముఖద్వారం ప్రారంభోత్సవం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్ పేట్ లోని నందిహిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 9లో దాతలైన రంగారావు దంపతులు, నందిహిల్స్, లక్ష్మీనారాయణ దంపతులు, నందిహిల్స్ సహకారంతో నిర్మించిన ఆలయ ముఖ ద్వారాన్ని గురువారం ఉదయం గం. 5:40 నిమిషాలకు ప్రారంభోత్సవ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ ఆలయ ముఖద్వారానికి ప్రారంభోత్సవం చేశారు. ఆలయ కమిటీ సభ్యుల వినతిని మన్నించి, కాలనీలోని నాయకులు, అసోసియేషన్స్ ప్రెసిడెంట్స్, కార్యదర్శులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవ కార్యక్రమంను జయప్రదం చేయడం జరిగింది. ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమంలో విజయ్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, తన్నీరు రంగారావు దంపతులు, లక్ష్మీనారాయణ దంపతులు, చల్లా సురేందర్ రెడ్డి, రామిడి నర్సిరెడ్డి తదితర భక్తమహాషయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం గావించారు. కార్యక్రమం అనంతరం, భక్తులందరూ శ్రీ అరుణాచలేశ్వర స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి, ఆలయ కమిటీ మనసారా కృతజ్ఞతలు తెలియజేసింది.



# జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

- విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకత మాదిగల ఆయుధాలు కావాలి
- అత్యధిక జనాభా ఉన్న మాదిగలు అన్ని రంగాల్లో ప్రథమ స్థాయికి చేరుకోవాలి
- జూలై 7న మాదిగల (ఎమ్మార్పీఎస్)జెండా పండుగను విజయవంతం చేయాలి
- యాదాద్రి దేవస్థానము ట్రస్ట్ బోర్డులో మాదిగ సామాజిక వర్గానికి, యాదాద్రి జిల్లా వాసులకు అవకాశం కల్పించక పోవడం అన్యాయం కమిటీని సరిదిద్దాలి
- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ

**ఆత్మకూరు(ఎం),జూలై02/క్రైమ్ మిర్రర్:** తరతరాలుగా విద్యాపరంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా తీవ్రంగా వెనకబాటుతనానికి గురైన మాదిగ ప్రజలు విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగడానికి నడుం బిగించాలని జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ జిల్లా స్థాయి అత్యవసర ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పియస్ ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు రాజీ లేని పోరాటం చేసి ' పద్మశ్రీ ' మందకృష్ణ మాదిగ, మాదిగ జాతికి ఎస్సీ వర్గీకరణను సాధించి పెట్టాడని అన్నారు.ఎస్సీ వర్గీకరణ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు అందుతున్న 9 శాతం రిజర్వేషన్లను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొని విద్య , ఉద్యోగాలలో రాణించాలని అన్నారు. మాదిగల్లో అక్షరాస్యత తక్కువగా ఉన్నందున ఇకపై ఎవరు చదువులకు దూరం కావద్దని అన్ని మార్గాలను ఉపయోగించుకొని ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య, ఉన్నత విద్యల్లో ముందుకు సాగాలని అన్నారు. వివిధ కారణాలవల్ల చదువులకు దూరమైన విద్యార్థిని విద్యార్థులు తక్షణమే బడి బాట పట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్యా, ఉద్యోగ ,సామాజిక ,ఆర్థిక, వ్యాపార , రాజకీయ మొదలగు రంగాల్లో ప్రథమ స్థాయిలోకి చేరుకోవడానికి ఇప్పటినుండి తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయించిన సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేలో తెలంగాణలో అత్యధిక పేదరికం కలిగి ఉన్న కులంగా మాదిగలే ఉన్నారని తేలిందని, అలాగే భూమిలేని వారిలో , ఆస్తులు లేని వారిలో, మరియు రోజువారి కూలి పని చేసుకుంటున్న వారిలో మాదిగలే మొదటి స్థానంలో ఉన్నారని స్పష్టంగా బయటపడిందని అన్నారు. అందువల్ల పేదరికం, వెనుకబాటుతనం, నిరక్షరాస్యతను తొలగించుకోవడం కోసం,



సామాజిక అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా మాదిగ జాతి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. అందులో భాగంగా మందకృష్ణ మాదిగ నడుపుతున్న ప్రతి పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతి కోసం మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 32వ వసంతంలోకి చేరుకుంటున్న సందర్భంగా జూలై 7న మాదిగల జెండా పండుగగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి సంబరాలను అంబరాన్ని అంటే విధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట (యాదాద్రి) ట్రస్ట్ బోర్డులో అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగలకు, యాదాద్రి జిల్లా వాసులకు స్థానం కల్పించక పోవడం దారుణమని ఈ విషయం ఖండిస్తున్నామని ప్రభుత్వం ట్రస్ట్ బోర్డు కమిటీ పట్ల పునఃరాలోచన చేయాలని లేని పక్షంలో ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టి ఉద్యమాన్ని చెపడుతామని అన్నారు.ఈ సమావేశంలో ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య మాదిగ,మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ నేత బండారు రవివర్ధన్ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,జిల్లా నాయకులు బండారు శివశంకర్ మాదిగ, కందుల నర్సింగ రావు మాదిగ, మైలారం జంగయ్య మాదిగ, ఆడెపు శ్రీనివాస్ మాదిగ, అందె సాయి మాదిగ, కరీం, బూడిద నాగరాజు మాదిగ,నారికడప మధు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా చేకూర్త గోపాల్ రెడ్డి

**ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్మన్, ఏఎంసీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా చేకూర్త గోపాల్ రెడ్డి ఎన్నిక కావడం పట్ల శంకర్‌పల్లిలో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా గురువారం శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆయనకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రతినిధులు కలిసి చేకూర్త గోపాల్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, చేకూర్త గోపాల్ రెడ్డి పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ జిల్లా ఉపాధ్యక్ష బాధ్యతలను అప్పగించడం శంకర్‌పల్లి ప్రాంత కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సన్మానానికి స్పందించిన చేకూర్త గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవిని గౌరవంగా భావిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సంక్షేమం, సమన్వయానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్తతో కలిసి పనిచేస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, జూలకంటి పాండురంగారెడ్డి, రఘునందన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పర్వేద వార్డు నెంబర్ రవి, పర్వేద సేవాదళ్ అధ్యక్షుడు జగదీష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చేకూర్త గోపాల్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# చింతలకుంట లో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో వ్యక్తి దుర్మరణం

**కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న వనస్థలిపురం పోలీసులు.**



**ఎల్బీనగర్ జులై2, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** చింతలకుంట మల్లికార్జున నగర్ లోని హర్ష టయోటా షోరూం ఎదురుగా డివైడర్ ప్రక్కన ఒక గుర్తు తెలియని వ్యక్తి రక్తపు మడుగులో పడి ఉండడాన్ని స్థానిక పాదచారులు చూసి 100 కు డయల్ చేశారు. వెంటనే వనస్థలిపురం పోలీసులు అక్కడికి చేరుకొని, అతనిని పరిశీలించగా అతను అప్పటికే మృతి చెందినట్లుగా గుర్తించారు, అనంతరం అంబులెన్స్ డెడ్ బాడీని తీసుకెళ్లి ఉస్మానియా ఆస్పత్రిలో భద్రపరిచాము అని పోలీసులు తెలిపారు. మృతుడు మాసిపోయిన బట్టలు ధరించి ఉన్నాడని, ఆకుపచ్చ రంగు టీ షర్టు వేసుకొని ఉన్నాడని, అతని వయసు 40 నుండి 45 సంవత్సరాల వయసులో ఉన్నాడని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము అని తెలిపారు. ఇతని ఆచూకీ ఎవరికైనా తెలిసినచో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని వారు తెలిపారు.

# కల్వకుంట్ల కవిత అరెస్ట్ దుర్మార్గం

**తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారులు దామరోజు వీరాచారి**



**ఆత్మకూరు(ఎం)/జూలై02/క్రైమ్ మిర్రర్ :** కల్వకుంట్ల కవిత అరెస్టు దుర్మార్గం.తెలంగాణ ఉద్యమకారుల కోసం ఉప్పల్లో భూపోరాటం కార్యక్రమాన్ని అడ్డుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అని ఈ విషయాన్ని ఒక తెలంగాణ ఉద్యమకారుడిగా తీవ్రంగా ఖండిస్తున్నాను. స్వరాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారుల పరిస్థితి ఇలా ఉంటే ఏ ఒక్క రాజకీయ పార్టీ,ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయలేకపోతున్నారు అనడానికి ఈరోజు జరిగిన ఈ సంఘటనే నిదర్శనం అని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం నాయకులు దామరోజు వీరాచారి తెలిపారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లశీల సంజీవరెడ్డి

**ఆత్మకూరు(ఎం),జూలై02/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని ఏకెఆర్ కన్వెన్షన్ హాల్లో మోటకొండూరు మండలం చామపూర్ గ్రామానికి చెందిన తొడిగెల సురేందర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువారులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లశీల సంజీవరెడ్డి.వీరివెంట వాకిటి వెంకట్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

